రూరల్ మండల కేంద్రం ఏదీ?

- జిల్లా కేంద్రంలోనే మండల కార్యాలయాలు
- ఒకేచోట లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



నిజామాబాద్ రూరల్: రూరల్ మండలానికి మండల కేంద్రం లేక మండలంలోని 19 గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండల కార్యాలయాలు అన్నీ జిల్లాకేంద్రంలోనే ఉండటంతో ఆయా మండలాల ప్రజలు సుమారు 10నుంచి 15 కి.మీ ప్రయాణించి జిల్లాకేంద్రానికి రావాల్సిన పరిస్థితి నెలకొంది. నగరానికి వచ్చినా మండల కార్యాలయాలు ఒకచోట లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తహసీల్ కార్యాలయం ముబారక్ నగర్‌లో, ఎంపీడీవో కార్యాలయం సుభాష్‌నగర్‌లో, పోలీస్‌స్టేషన్ బైపాస్‌రోడ్డులో ఉన్నాయి. ఐకేపీ కార్యాలయం పాంగ్రాలో ఉంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నగరానికి వచ్చి సంబంధిత కార్యాలయాల కోసం నగరమంతా తిరగాల్సి వస్తోంది.

ఇదీ పరిస్థితి..

గతంలో నిజామాబాద్ మండలంలోని మోపాల్, నిజామాబాద్ రూరల్, నార్త్, మండలాలు అన్ని కలిసి జిల్లా కేంద్రంలో ఉండేవి. 2016–17 సంవత్సరంలో మోపాల్, నిజామాబాద్ రూరల్, నార్త్ మండలాలు ఏర్పడ్డాయి. కానీ మోపాల్, నార్త్ మండలాలకు మండల కేంద్రాలు ఉన్నప్పటికీ నిజామాబాద్ రూరల్ మండలానికి మండల కేంద్రం లేకపోవడంతో మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. రూరల్ మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మండలానికి మండల కేంద్రం ఏర్పడితే ప్రజలకు పాలన చేరువైతుందని, జిల్లా కేంద్రానికి రావడం తప్పుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా భూముల విలువలు పెరిగే అవకాశం ఉందని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే మండల కేంద్రంతో ఎన్నో లాభాలు, ప్రజలకు కావసిన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, వారాంతపు సంత, పశువులసంత, మండల కేంద్రంలో నిత్య వ్యాపార లావాదేవీలు పెరుగుతాయని పలువురు పేర్కొంటున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రూరల్ మండలంలోని గుండారం గ్రామాన్ని మండల కేంద్రం చేస్తే అన్ని విధాలుగా ప్రజలకు అనుకూలంగా ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

గత ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు మండల కేంద్రంగా గుండారంను ప్రకటిస్తామని హామీచిచ్చారు. ఈక్రమంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు గుండారం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండలకేంద్రం ప్రకటించాలి

రూరల్ మండల కేంద్రంగా గుండారం గ్రామాన్ని ప్రకటిస్తే గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందుతాయి. మండల కార్యాలయాల కోసం జిల్లాకేంద్రానికి వచ్చి, తిరిగే బాధలు తప్పుతాయి. మండలకేంద్రంలోనే పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. –దాసరి శ్రీధర్, పీఏసీఎస్ చైర్మన్, గుండారం

దూరభారం తగ్గుతుంది..

గత ఎన్నికల్లో గుండారం గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తామని రాజకీయనాయకులు ప్రకటించారు. కానీ హామీని నెరవేర్చడం లేదు. ప్రజాప్రతినిధులు స్పందించి ఉత్తర్వులు త్వరగా విడుదలయ్యే విధంగా చర్యలు చేపట్టాలి. గుండారం మండలకేంద్రం అయితే ప్రజలకు దూరభారం తగ్గుతుంది. –ఒంటెల శంకర్‌రెడ్డి, బీజేపీ నేత, గుండారం

క్లుప్తంగా

ఘనంగా ఎన్‌సీసీ దినోత్సవం



డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎన్‌సీసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎన్‌సీసీ అధికారి శ్రీనివాస్ ఖత్రి మాట్లాడుతూ.. ఎన్‌సీసీ దేశభక్తితో నిండిన భావిభారత పౌరులను తయారు చేస్తుందన్నారు. ఎన్‌సీసీ సర్టిఫికెట్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. మండలంలోని రాంపూర్ పాఠశాలలో మాత్రమే ఎన్‌సీసీ ఉండటం అదృష్టంగా భావిస్తున్నట్లుతెలిపారు.

ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంతో పాటు ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీల ఇన్‌చార్జి రెహమాన్ డిమాండ్ చేశారు. తెయూలో ఆదివారం నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం తెలంగాణ యూనివర్సిటీ ఏఐఎస్ఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ కన్వీనర్‌గా సాయి, కో కన్వీనర్‌గా సంజయ్, చందు ఎన్నికయ్యారు. సభ్యులు నవీన్ కృష్ణ, నాయకులు అజయ్, గౌతమ్ పాల్గొన్నారు.

4న 'హరిదా' మహాసభ



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని నవ్య భారతి గ్లోబల్ స్కూల్ ఆవరణలో డిసెంబర్ 4న హరిదా మహాసభ నిర్వహించనున్నట్లు హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, నవ్య భారతి విద్యాసంస్థల అధినేత సంతోష్‌కుమార్ తెలిపారు. నగరంలోని కేర్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. మహాసభలో ప్రధాన అంశంగా 'సరస్వతీరాజ్ హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారాన్ని' ప్రఖ్యాత కవి విమర్శకుడు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డికి అందజేయనున్నట్లు వారు తెలిపారు. జిల్లా సాహిత్య రంగంలో కృషి చేస్తున్న వారికి సరస్వతీరాజ్ అవార్డులు ఇవ్వనున్నట్లు వివరించారు. రాష్ట్రస్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని ఔత్సాహిక కవులు 29లోగా తమ పేర్లను 88972 13286, 83740 02227 నమోదు చేసుకోవాలన్నారు. ప్రధాన కార్యదర్శి కాసర్ల నరేశ్ రావు, కోశాధికారి గంట్యాల ప్రసాద్, అధికార ప్రతినిధి నరాల సుధాకర్, ఉపాధ్యక్షుడు తిరుమల శ్రీనివాస్ ఆర్య, సీనియర్ కవి పంచరెడ్డి లక్ష్మణ్, కొయ్యాడ శంకర్, మద్దుకూరి సాయిబాబు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్ రూరల్: సేవానంది, సేవా భూషన్, జాతీయస్థాయి పురస్కారాలు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హైదరాబాద్‌కు చెందిన ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమీ (సాహిత్య, సాంస్కృతిక, సామాజిక , సేవా సంస్థ) వ్యవస్థాపకుడు ఈఎస్ఎన్ నారాయణ మాష్టారు ఒక ప్రకటనలో తెలిపారు. విద్య, వైద్యం, సాహిత్యం, సంగీతం, నృత్యం, కళలు, క్రీడలు, కరాటే, ఆధ్యాత్మికం, నాటకరంగం, టీవీ, సీనీ రంగాల్లో సేవలందిస్తున్నవారు ఈనెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. డోర్ నెంబర్ 1-20-164 తిరుమలగిరి, కోకుల్‌నగర్, వెంకటాపురం, సికింద్రాబాద్–15 అడ్రస్‌కు దరఖాస్తులను పంపించలన్నారు. మరిన్ని వివరాలకు 96523 47207 సంప్రదించాలని సూచించారు.

పోలింగ్‌బూత్‌ల పరిశీలన



ఇందల్వాయి: మండలంలోని పోలింగ్ బూత్‌లను ఆదివారం ఆర్డీవో రాజేందర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన అధికారులు, బూత్‌స్థాయి ఆఫీసర్లతో మాట్లాడారు. ఓటర్ జాబితాలో తప్పులు లేకుండా చూడాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో చేర్చాలని సూచించారు. చనిపోయిన వారిని, మిగతా అనర్హులను తొలగించాలని అన్నారు. తహసీల్దార్ వెంకట్రావు, సీనియర్ అసిస్టెంట్ ప్రకాష్ తదితర సిబ్బంది ఉన్నారు.

వాహనాల తనిఖీ

మోపాల్: మండలకేంద్రంలో ఆదివారం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించినట్లు ఎస్సై యాదగిరి గౌడ్ తెలిపారు. వాహనదారులు తప్పకుండా వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని,హెల్మెట్లు తప్పనిసరి వాడాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దన్నారు. ఏఎస్సై రమేష్‌బాబు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



గుండారంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నేతలు



డిచ్‌పల్లిలో..

నిజామాబాద్ రూరల్జ/డిచ్‌పల్లి: డిచ్‌పల్లి, రూరల్ మండలం గుండారంలో రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీతో పాటు సన్నాలకు బోనస్ ఇచ్చి హామీలను నెరవేర్చడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా గ్రామంలో సంబురాలు నిర్వహించారు. నాయకులు కంచెట్టి గంగాధర్, నర్సయ్య, సుదర్శన్, అశోక్, దాస్, జితేందర్, బాగిర్తి బాగారెడ్డి, అగ్గు బోజన్న, సొసైటీ చైర్మన్ రామచంద్రగౌడ్, దాసరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వనభోజనోత్సవం



మాట్లాడుతున్న బ్రాహ్మణ సంఘ నాయకులు

నిజామాబాద్ సిటీ: నగరంలోని లక్ష్మి గణపతి ఆలయంలో ఆదివారం తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ మాట్లాడుతూ.. గోమాత పూజతోపాటు 75 ఏళ్లు నిండిన సత్ బ్రాహ్మణ దంపతులకు సన్మానించినట్లు తెలిపారు. సంఘం నాయకులు రొట్టె సురేష్ శర్మ, రమేష్, పురుషోత్తం పట్వారి, శశికాంత్ కులకర్ణి, లక్ష్మి నారాయణ భరద్వాజ్, శ్రీనాథ్ రాజ్, రాజకాంత్ రావు కులకర్ణి, శైలజ దేశ్ ముఖ్, సౌమ్య భరద్వాజ్, రొట్టె వీణా, శైలజ అవిక్షిత్, మంజుల మోతెకర్,లు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

ధర్పల్లి: జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని గ్రంథాలయాల సంస్థ జిల్లా చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆదివారం ఆయన సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధర్పల్లి గ్రంథాలయ ఆధునికీకరణకు రూ.5లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. పాఠకుల కోసం అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచామని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లైబ్రేరియన్ కిషన్, కాంగ్రెస్ నాయకులు చెలిమెల నర్సయ్య, బాలయ్య ఉన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి



మోపాల్‌లో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మోపాల్: రైతులు, రైతు కూలీలు, కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 26న నగరంలో చేపట్టనున్న ర్యాలీ, ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రగతిశీల రైతు కూలీ సంఘం ప్రధానకార్యదర్శి సాయాగౌడ్ కోరారు. ఈమేరకు ఆదివారం మోపాల్ మండలకేంద్రంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సాయాగౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని, రైతు కూలీల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. నాయకులు గంగమల్లు, మంగళ్‌పాడ్ నారాయణ, వెంకట్, ఎర్రన్న, దండు నర్సయ్య, కచ్చ గంగారాం, దండు మహేష్, కెంపు ఎల్లయ్య, బావురి సాయిలు, దమ్మడి గంగారాం, తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ సిటీ: నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో నిరసన కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ.. తెలంగాణలో కరపత్రాల పంపిణీ, సభలు, సమావేశాల ద్వారా ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈనెల 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. నాయకులు శంకర్‌గౌడ్, నూర్జహాన్, వెంకటేష్, నన్నేసాబ్, మోహన్, గణేష్, గంగాధర్, కటారి రాములు, నరసయ్య ఎల్లయ్య పాల్గొన్నారు.

జీపీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలి



ధర్పల్లి: జీవో 51ని రద్దుచేసి, పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టీయూసీఐ) జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఆశన్న , సాయిలు గంగన్న గంగారం సులోచన సాయబా సునీత రాజవ్వ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. ఈసందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, రమేష్‌బాబులు మాట్లడుతూ... పని పద్ధతులు, నిర్మాణం, కార్యక్రమం అనే అంశాలపై చర్చించారు. వర్గ పోరాటాల ద్వారానే ప్రజలకు విముక్తి లభిస్తుందన్నారు. వర్గ పోరాటాల నిర్మాణంలో, విప్లవ సాధన కోసం కృషిచేయాలన్నారు. నాయకులు రమేష్‌బాబు, నూర్జహాన్, వెంకటేష్, శంకర్ గౌడ్, నన్నే షాప్, సుజాత, మోహన్ రావు, విగ్నేష్‌లు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్నాం



రెంజల్‌లో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

రెంజల్(బోధన్) : ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వీరన్నగుట్టతండా, బోర్గాం, మౌలాలితండా గ్రామాల్లో ఆదివారం నూతన గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. రెంజల్‌లోని రైతు వేదికలో మండలంలోని 59మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీ రైతుకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీని త్వరలో పూర్తి చేస్తామన్నారు. బ్యాంకులు, సహకార సంఘాల్లో జరిగిన సాంకేతిక కారణాలతో కొందరు రైతులకు రుణమాఫీ దక్కలేదని అన్నారు. అలాంటి రైతులు తప్పులను సరిదిద్దుకుని తిరిగి దరఖాస్తు చేసుకుంటే రుణమాఫీకి అర్హులైతారని తెలిపారు. నియోజకవర్గంలోని రైతులు చెరుకు సాగుకు ముందుకు రావాలని సూచించారు. రైతులు, కార్మికుల నిర్ణయం మేరకు ప్రభుత్వం అందరి సూచనలు, సలహాలను తీసుకుని చెరుకు ఫ్యాక్టరీ విషయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రతీ నెల ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, గత ప్రభుత్వం చేసిన అప్పులు కట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహేర్‌బిన్ హందాన్, మండల అధ్యక్షుడు మొబిన్‌ఖాన్, నాయకులు సాయరెడ్డి, రాములు, దనుంజయ్, రమేష్‌కుమార్, మొయినోద్దిన్, జాదవ్ గణేష్‌నాయక్, బన్సీనాయక్, సాయిబాబగౌడ్, కుర్మె శ్రీనివాస్, జావీద్, మోహన్, షబ్బీర్, వేణు, వెంకటి, ఇందిరారెడ్డి, కవిత, సవిత తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా పెద్ద పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన



కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో ఆదివారం పెద్ద పోచమ్మ, మహాలక్ష్మి విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా పోతరాజులు నిర్వహించిన కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవార్ల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయంలో ప్రతిష్ఠించారు. గ్రామస్తులు నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. వీడీసీ ప్రతినిధులు సోమ దశరత్, కొమ్ముల రవీందర్, సుంకరి విజయ్, బద్దం రమేష్, బోనగిరి రాజేశ్వర్ పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్ప స్వాములకు భిక్ష

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని జంబిహనుమాన్ ఆలయం ఆవరణలో నేటి నుంచి అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి, అయ్యప్ప సేవా సమితి ఆర్మూర్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు భిక్ష (అన్నదాన ప్రసాదం) వితరణ నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు పెంట జలంధర్ అన్నారు. ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం నుంచి జనవరి 5వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 12.30 గం.ల నుంచి 3గం.ల వరకు భిక్ష ఉంటుందన్నారు. సమితి సభ్యులు ఇరుపాజీ జనార్దన్ గౌడ్, మీసాల రాజేశ్వర్, ధనపల్ శివ, చేపూర్ ధనంజయ్, మీసాల మహేష్, గుడి గోపి, సురేష్‌గోల్డ్, నరేష్ స్వాములు పాల్గొన్నారు.

గూడెంలో హైమాస్ట్ లైట్ల ప్రారంభం



మోపాల్: నగర శివారులోని గూడెం (శ్రామికనగర్)లో ఎంపీ అర్వింద్ ధర్మపురి నిధులతో ఆదివారం హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేయగా ఆదివారం స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రారంభించారు. అడిగిన వెంటనే శ్రామికనగర్‌కు హైమాస్ట్ లైట్లను మంజూరు చేసినందుకు ఎంపీకి కాలనీవాసులు ధన్యవాదాలు తెలియజేశారు. నాయకులు యాదాల నరేష్, రచ్చ ఆనంద్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదులో తప్పులు రావొద్దు

బాల్కొండ: సమగ్ర కుటుంబ సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదులో తప్పులు లేకుండా చేపట్టాలని ఆర్మూర్ ఆర్డీవో రాజుగౌడ్ అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో చేపట్టిన డాటా ఆన్‌లైన్ ఎంట్రీని ఆదివారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పులు దొర్లిన ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు.

గడుగు గంగాధర్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్‌ను పలువురు నాయకులు ఆదివారం జిల్లాకేంద్రంలో కలిసి సన్మానించారు. నాయకులు సాయిలు, గడ్డం నర్సింగ్, గడ్డం శ్రీరామ్, నిర్మల్, నిజామాబాద్ అగ్రికల్చర్ ప్రభుత్వ ఉద్యోగులు, మాల సంఘాల నేతలు తదితరులు ఉన్నారు.

కస్తుర్బా పాఠశాల తనిఖీ

రుద్రూర్: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆదివారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. వంటగదిలోని సరుకుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని అభ్యాస పాఠశాలలో స్కూల్ కరస్పాండెంట్ చిన్న శ్రీనివాస్ జ్ఞాపకార్థం మెమోరియల్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా రెండు రోజుల పాటు నగరంలోని రాజారాం స్టేడియంలో నిర్వహించిన నెట్‌బాల్ పోటీల్లో జిల్లాలోని 16 పాఠశాలలు పాల్గొన్నాయి. అదేవిధంగా అభ్యాస పాఠశాలలో చెస్, క్యారం, టేబుల్ టెన్నిస్, కోకో సహ పలు క్రీడా పోటీలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగమణి బహుమతులు ప్రదానం చేశారు. స్కూల్ కరస్పాండెంట్ అన్నపూర్ణ, నెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు, అభ్యాస యాజమాన్యం డైరెక్టర్లు శ్రీనివాస్, శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సింహగర్జనను జయప్రదం చేయాలి

మోపాల్: డిసెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మాలల సింహగర్జన కార్యక్రమానికిమాలలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల నాగరాజు కోరారు. మండలంలోని మంచిప్ప గ్రామంలో ఆదివారం సింహగర్జన కార్యక్రమ కరపత్రాలను వారు ఆవిష్కరించారు. నాయకులు దేవిదాస్, సక్కి ఉదయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, బుద్ద భూమయ్య, తలారి సాయిలు, నడ్పి గంగారాం, ఎం సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	80,300	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	74,925		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	28	40	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	30	50
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మెకానిక్ రాకీ (తెలుగు)-10.30 10.20. దేవకినందన వాసుదేవ(తెలుగు)-1.30 7.30. లక్కీ భాస్కర్(తెలుగు)-4.30
స్క్రీన్-3	అమరన్ (తెలుగు) - 10.20. 7.30. 10.30. జిబ్రా (తెలుగు) - 1.30. మెకానిక్ రాకీ (తెలుగు) - 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ (తెలుగు) - 12.00. 3.30. 7.00. 10.30
స్క్రీన్-2	మెకానిక్ రాకీ (తెలుగు) - 11.45. 3.00. 6.15. 9.30
స్క్రీన్-3	మందిర (తెలుగు) - 10.45. కనక మహాలక్ష్మీ (తెలుగు) - 1.30. క (తెలుగు) - 4.00. జిబ్రా(తెలుగు)-7.15 10.40
స్క్రీన్-4	లక్కీ భాస్కర్ (తెలుగు) - 1.00. 7.05. దేవకి నందన వాసుదేవ (తెలుగు) - 4.15. 10.20
లలితామహల్	దేవకి నందన వాసుదేవ (తెలుగు)
దేవి	మెకానిక్ రాకీ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	కంగువ 3డీ (తెలుగు)